కండల కోసం స్టెరాయిడ్స్

ఆరోగ్యం పణంగా పెడుతున్న యువత

మెఫన్ టెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్ వినియోగం

జిమ్‌కు వెళ్లే వారిలోనే అత్యధికంగా వాడకం

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: కండల కోసం యువతరం పక్క దారులు పడుతోందా..? సిక్స్ ప్యాక్‌కోసం జిమ్‌లు ప్రాణాలే బలిపెడుతున్నాయా ? అసలు జిమ్‌ల పేరుతో జరుగుతున్న అక్రమ ఇంజక్షన్ల దందా ఏమిటీ? ఇలా ఎన్నో ప్రశ్నలు.. సందేహాలు ఈసమయంలోనే జిమ్‌ల మాటున జరుగుతున్న దారుణాలను తెరపైకి తెచ్చారు మైలార్ దేవులపల్లి పోలీసులు.. మైలార్‌దేవులపల్లిలోని ఓజిమ్‌లో ..ఒకటికాదు రెండు కాదు ఏకంగా వందలకొద్ది ప్రమాదకర మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు సీజ్ చేశారు. యువతరానికి సిక్స్ ప్యాక్ ఒకేజ్, కండల వీరుడు సల్మాన్‌ఖాన్‌లా కనిపించాలనే తాపత్రయం దీంతో ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి ఈ మెఫెంటెర్మైన్.. ఇంజక్షన్లు తీసుకుంటాన్నారు. వీటి వల్ల ప్రాణహాని ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మైలార్‌దేవ్‌పల్లిలో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్ కండల వీరుల వెనక అసలు వాస్తవాలను నగ్నంగా బయటపెడుతన్నాయి. 30రోజుల్లో మరో బాషా లాగా కొద్దిరోజుల్లో సిక్స్‌ప్యాక్ అవలీలగా కండలు పెంచేస్తామంటూ అడ్డదారులు తొక్కుతున్నారు జిమ్ నిర్వాహాకులు. జిమ్‌కు వచ్చే వారికి ఎడాపెడా ప్రమాదకర మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లను వాడి ప్రాణాలకే ముప్పు తెస్తున్నారు. ఈఘటనలో 400 మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను సీజ్ చేశారు. వట్టేపల్లి,దుర్గానగర్ దగ్గర ఇంజక్షన్లను విక్రయిస్తున్న జిమ్ ట్రైనర్ సతీష్ ,రాహుల్ ,సోహెల్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు డ్రగ్స్ దందా వెనక ప్రధాన సూత్రధారి ఎవరు అనేక కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ఇంజెక్షన్ల వల్ల ప్రాణాలకు ముప్పు.. జిమ్ చేస్తూనే కుప్పకూలిపోతున్న యువతరం దృశ్యాలు యావత్ సమాజాన్ని కలవర పెడుతున్నాయి. జిమ్‌కి వెళ్లి భారీ కసరత్తులు చేసే వాళ్లు అత్యంత ఆరోగ్యంగా ఉండాల్సింది పోయి.. ఎందకిలా టపాటపా రాలిపోతున్నారు. ఇదే ప్రశ్న ఇటీవల అందర్ని హాడలెత్తిస్తోంది. ఆరోగ్యం కోసం జిమ్‌కి వెళితే ఫర్వాలేదు. కానీ కండల వీరులుగా మారాలనుకునే వారు త్వరగా కండలు పెరిగేందుకు మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు వాడుతున్నారు. అయితే ఈఇంజెక్షన్లు వాడితే ప్రాణాలకే ముప్పు అంటున్నారు నిపుణులు. కొన్ని శస్త్రచికిత్సల్లో వాడే ఈ ఇంజెక్షన్లను కండలు పెంచేందుకు విపరీతంగా వినియోగిస్తున్నట్లు గుర్తించారు. యాంటీ హైపోటెన్సివ్ కేటగిరీలోకి వచ్చే ఈఇంజక్షన్లను బిపి చికిత్స కోసం వినియోగిస్తారు. అంతేకాదు ఆపరేషన్ల సమయంలో హార్ట్‌బీట్‌ని కంట్రోల్ చేసేందుకు ఉపయోగిస్తారు. కానీ ఇవే ఇంజక్షన్లను కండలపెంపకానికి ఉపయోగించి జనం ప్రాణాలను తీసేస్తున్నారు. మెఫెంటెర్మైన్ ఇంజెక్షన్ల ధర సాధారంగా రూ.300లోపు ఉంటుంది. కానీ ఇదేఇంజక్షన్ జిమ్‌లలో 1000 వరకు అమ్మి లక్షల్లో డబ్బు దండుకుంటున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌తో అమ్మాల్సిన ఈఇంజెక్షన్లు మందుల షాపుల్లో యథేచ్ఛగా అమ్ముతుండటంతో కూడా ఈడ్రగ్స్ దందాకి ఉపయోగపడుతున్నాయి. అంతేకాదు.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈడ్రగ్స్ ని రాష్ట్రంలోకి దిగుమతి చేసుకుంటున్నారంటే కండల మోసం ఎంత భయానకంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

హైదరాబాద్ వార్త

22న గోల్కొండ బోనాలు ప్రారంభం

తొలి బోనం ఎల్లమ్మ (జగదాంబిక) అమ్మవారికి

మెహిదీపట్నం, జూన్ 19, ప్రభాతవార్త : బోనాల ఉత్సవాలకు గోల్కొండ కోట ముస్తాబవుతుంది. అత్యంత వైభవంగా జరిగే ఈ బోనాల ఉత్సవాలకు దేవాదాయశాఖ అన్ని ఏర్పాట్లను చేస్తుంది. నగరంలో ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే ఆషాడమాస బోనాల ఉత్సవాలు నెల రోజుల పాటు జరుగనున్నాయి. ఈ బోనాల ఉత్సవాలకు నగరంలోని నలుమూలలనుంచే గాకుండా ఇతల జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. సంప్రదాయం ప్రకారం గోల్కొండ ఎల్లమ్మ (జగదాంబిక) అమ్మవారికి తొలి బోనం సమర్పించడం ఆనవాయితీ. బోనాల నిర్వాహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల నిధులను మంజూరు చేయడంతో పాటు పట్టు వస్త్రాలను సమర్పిస్తుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే అమాస్య తరువాత వచ్చే గురువారం, ఆదివారాల లో భక్తులు బోనాలను సమర్పిస్తారు. గోల్కొండ కోట తరువాతే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళీ, లాల్‌దర్వాజ ఆలయంలో పూజలు జరుగుతాయి. ఈనెల 22న లంగర్‌హౌస్ నుంచి తొట్టెల ఊరేగింపు, చోటాబజార్ నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, బంజారదర్వాజ నుంచి మొదటి బోనం ఉంటుంది. ఆషాడ మాసంలో చివరి రోజు తిరిగి గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. తొమ్మిది పూజల అనంతరం జులై 20న గోల్కొండ కోటలో బోనాల ఉత్సవాలు ముగుస్తాయి.

ఓపెన్ డ్రైనేజీతో ఇబ్బందులు

ప్రమాదకరంగా డ్రైనేజీ మ్యాన్‌హోల్

కొంపల్లి, జూన్19 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి ప్రధాన రహదారి వద్ద ఓపెన్ డ్రైనేజీ సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దూలపల్లి రహదారిపై ఉన్న డ్రైనేజీపై మూత ఏర్పాటు చేయకపోవడం, మురునీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో పాదాచారులు, వాహనదారులు, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతే కాకు ండా రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతుల వుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి డ్రైనేజీపై మూత ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : మంత్రి తలసాని

మారేడ్‌పల్లి పార్కులో మొక్కలు నాటుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కొంతం దీపిక, జెడ్‌సీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని నెహ్రూ నగర్ పార్కులో ఏర్పాటు చేసిన హరిత హార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవిష్యత్తు తరాలకు మనం ఇవ్వాల్సింది ఆస్థులు, అంతస్థులు కాదని మంచి వాతావరణం కల్పించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదిత, మాజీ కార్పొరేటర్ కులరూప, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు హన్మంత్ రావ్ యాదవ్,సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు వెంకట్ రావ్ పాల్గొన్నారు.

పచ్చదనం కోసం ప్రత్యేక చర్యలు

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

నాగార్జున నగర్‌లో మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం పచ్చదనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుం దని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా తార్నాక నాగార్జునగర్ కాలనీలో ఇటీవల ఏర్పాటు చేసిన పార్కులో డిప్యూటీ మేయర్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి హరితహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. హరితహారంతో రాష్ట్రంలో 7.70 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విసి ప్రొ.తిరుపతి రావు, జీహెచ్ఎంసీ అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ హేమలత, ఇంజనీరింగ్ డిప్యూటీ ఇంజనీర్ సువర్ణ, శానిటేషన్ సుపర్ వైజర్ దరాగౌడ్, ఆర్చికల్చర్ శానిటేషన్,ఎంటమాలజీ విభాగం అధికారులు పాల్గొన్నారు.

హిందు స్మశాన వాటికలో రాకేష్ మాస్టర్ అంత్యక్రియలు

డాన్స్‌మాస్టర్ రాకేష్ మాస్టర్ పార్థివ దేహం వద్ద నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు

యూసుఫ్‌గూడ, జూన్ 19, ప్రభాతవార్త : ప్రముఖ నృత్య దర్శకులు రాకేష్ మాస్టర్(53) కన్నుమూశారు. వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం నగరంలోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. దాదాపు 15వందల సినిమాలకు పైగా నృత్య దర్శకునిగా తర్వాత ఢీ సహా పలు డాన్స్ రియాలిటీ షోలలో పాల్గొన్నారు.బోరబండ దేవయ్య బస్తీలో ఆయన పార్థివ దేహానికి కుటుంబ సభ్యులు అభిమానులు ఆయన దగ్గర శిక్షణ పొందిన డాన్సర్లు పార్థవ దేహానికి నివాళులు అర్పించారు. సోమవారం మధ్యాహ్నం బోరబండ సైట్ 3లోని హిందు స్మశాన వాటికలో అంత్య క్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. కుమారుడు చైతన్య తండ్రికి అంత్యక్రియలు నిర్వహించారు.తాను చనిపోయిన తర్వాత తన అంత్యక్రియలు ఎలా జరగాలి. ఎలా ఉండాలి అనేది ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లుగానే కుటుంబసభ్యులు, అభిమానులు ఆయనకు తుది వీడ్కోలు పలికారు. సినిమా ఇండస్ట్రీలో వెయ్యికి పైగా పాటలకు కొరియోగ్రాఫర్‌గా పనిచేసినా..ఆ స్థాయిలో రాకేష్ మాస్టర్‌కు సినీ ఇండస్ట్రీ గౌరవించలేకపోయింది. సినీ ప్రముఖులు ఎవరూ కూడా ఆయనకు నివాళులు అర్పించలేదు. సంప్రదాయబద్దంగా కూడా ఎవరూ హాజరుకాకపోవడం అనేది చర్చనీయాంశం అయ్యింది. యూ ట్యూబ్ ఛానెల్స్ వారు, ఇతర కొంత మంది చిన్న చిన్న డాన్సర్లు మాత్రమే ఆయనకు నివాళులర్పించారు. సినీ ఇండస్ట్రీ అస్సలు పట్టించుకోకపోవడంపైనా చర్చ జరుగుతోంది.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

మంటలను ఆర్పివేసి అగ్నిమాపక సిబ్బంది

సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త : అపార్ట్‌మెంట్స్‌లోని 5వ అంతస్తులోని ప్లాట్‌లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించడంతో వెంటనే మంటలను ఆర్పివేసిన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మలక్‌పేట ఫైర్ ఆఫీసర్ ముస్తాఫ తెలిపిన వివరాల ప్రకారం సైదాబాద్ ఎస్‌బిహెచ్ సి కాలనీలోని సుమధుర ఎలిగెన్స్ అపార్ట్‌మెంట్ 5వ అంతస్తులో మురళీమోహన్‌రెడ్డికి చెందిన ప్లాట్ ఉంది. కాగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి 4వ అంతస్తులోని ప్లాట్‌లో నివసిస్తున్నాడు. ప్రమాదవశాత్తు 5వ అంతస్తులోని తన ప్లాట్‌లో షార్ట్ సర్క్యూట్‌తో పొగలు వ్యాపించి మంటలు వచ్చాయి. సోమవారం ఉదయం స్థానికులు గమనించి మలక్‌పేట ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో మలక్‌పేట, హయత్‌నగర్‌కు చెందినన 2 అగ్నిమాపక శకటాలు సంఘటనా ప్రాంతానికి విచ్చేసి అరగంటలో మంటలను ఆర్పివేసారు. సంఘటన ప్రాంతాన్ని జిల్లా ఫైర్ అధికారి తఎం.శ్రీనివాస్‌రెడ్డి, సహాయ జిల్లా ఫైర్ అధికారి టి.శ్రీనివాస్, మలక్‌పేట ఫైర్ అధికారి ముస్తాఫ, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరామిరెడ్డి, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ తదితరులు విచ్చేసి పరిస్థితిని సమీక్షించారు.

కొండాపూర్ రవాణా శాఖ కార్యాలయంలో హరితహారం

మొక్కలు నాటుతున్న రవాణా శాఖ అధికారులు

సైబరాబాద్ ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో హరితవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండాపూర్‌లోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన హరితహారం కార్య క్రమంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి ప్రవీణ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ఆర్‌టిఏ కార్యాలయం అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ మీద ప్రత్యేక శ్రద్ద చూపిస్తుందని అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే విధంగా మొక్కలు నాటేందుకు నడుం భిగించామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సంస్కరణలు, పనులపై రూపొందించిన కరపత్రాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, వాసులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ షాప్‌లను తనిఖీ చేసిన కొంతం దీపిక

కంటోన్మెంట్,జూన్ 19 ప్రభాతవార్త: రేషన్‌షాప్ డీలర్లు కార్డు హోల్డర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడి బియ్యం, నిత్యవసర సరుకులు సకాలంలో అందించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోషల్ ఆడిట్‌లో భాగంగా సోమవారం రెజిమెంటల్ బజార్‌లోని 903 రేషన్‌షాప్‌ను తనిఖీ చేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఏకే.ఖాన్

బండ్లగూడ కార్పొరేషన్‌లోని బైరాగిగూడలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న మాజీ ఐపీఎస్ అధికారి ఏకె.ఖాన్

నార్సింగి, జూన్ 19 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యా వరణ పరి రక్షణ లో భాగస్వాములు కావాలని మాజీ ఐపీఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏకే.ఖాన్ పేర్కొన్నారు. సోమవారం దశాబ్ది వేడుకల్లో భాగంగా బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ బైరాగిగూడలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో జరిగిన హరితహారం కార్యక్రమానికి మేయర్ మహేందర్‌గౌడ్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాలలో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. భావి పౌరులంతా తమ పుట్టిన రోజు తప్పకుండా మొక్కలు నాటాలని, మూడేళ్ల పాటు వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, ప్రశాంత్ నాయక్, అస్లాం, కో ఆప్షన్ సభ్యులు రజాక్, ఖుర్షీద్, మలాకిరత్నం, సీనియర్ నాయకులు గోపాల్‌ముదిరాజ్, పాపయ్య యాదవ్, రాజిరెడ్డి, సయ్యద్ ఖాజా, పాండు, సంగారెడ్డి, సాయిబాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ప్రారంభమైన లాల్‌దర్వాజ బోనాలు

ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న తెలంగాణ భవన్ రెసిడెన్సియల్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్

చాంద్రాయణగుట్ట, జూన్ 19 ప్రభాతవార్త : ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకొని మూడు రోజుల పాటు దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే పాతబస్తీ లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి బోనాల జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన 115 ఏళ్ళ బోనాల జాతర ఉత్సవాల ఫోటో ఎగ్జిబిషన్‌ను తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతర ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ మంగళ వారం ఇండియా గేట్ నుండి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాల్లో అమ్మవారి ఘటాన్ని పోతరాజుల విన్యాసాలు, కళాకారుల నృత్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మ వారి ఘటాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు పోతరాజుల స్వాగతం, బోనాల సమర్పణ, పలువురు ప్రముఖులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు, బంగారు బోనం సమర్పిస్తారు. తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతికశాఖ ఆధ్వర్యంలో 100 మంది సాంస్కృతిక కళాకారులచే వివిధ రూపాలను ప్రదర్శించి సాయంత్రం 6 గంటలకు అంబేద్కర్ ఆడిటోరియంలో ముగింపు కార్యక్రమంతో ఢిల్లీ బోనాలు ముగుస్తాయని తెలిపారు.

చిన్నారులకు ప్రకృతిలో చదువుకునే వేదికగా బొటానికల్ గార్డెన్

టిఎస్ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

బొటానికల్ గార్డెన్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే గాంధీ, టిఎస్ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి తదితరులు

గచ్చిబౌలి, జూన్ 19 ప్రభాతవార్త : చిన్నారులకు ప్రకృతిలో చదువుకునే వేదికగా బొటానికల్ గార్డెన్‌ను తీర్చిదిద్దుతున్నా మని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టి ఎన్ ఎఫ్‌డిసి) చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని టిఎస్ఎఫ్‌డిసి ఆధ్వర్యంలో సోమవారం కొండాపూర్ బొటానికల్ గార్డెన్ ఆవరణలో హరిత ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీతో కలిసి వంటేరు ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గార్డెన్‌లోని శాంతివనం, బొటింగ్ పాండ్, ఉమెన్ ఓపెన్ జిమ్, ధ్వంతరీ వనం, యోగా సెంటర్ తదితర ప్రాంతాల్లో సందర్శకులు, వాకర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టిఎస్ఎఫ్‌డిసి ఎండి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని విద్యార్థులు నేర్చుకునే విధంగా బొటానికల్ గార్డెన్‌ను తీర్చిదిద్దుతున్నా మన్నారు. గత సంవత్సరం గార్డెన్‌ను దాదాపు 1లక్ష మంది విద్యార్థులు సందర్శించారని, ఈ సంవత్సరం అదనంగా మరో లక్షమంది విద్యార్థులు పెరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎంజె అక్బర్, జీఎం రవీందర్‌రెడ్డి, ఓఎస్‌డి తిమ్మారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ స్కైలాబ్, ఎకో టూరిజం ప్రాజెక్టు మేనేజర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కంచర్ల నిత్యారెడ్డి భరతనాట్య ప్రదర్శన

హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త : కంచర్ల నిత్యారెడ్డి భరతనాట్య ప్రవేశం అద్భుతంగా సాగింది. ప్రముఖ భరతనాట్య గురువులు సుగంధ శ్రీనాథ్ శ్రేయ్యార్ వద్ద భరటనాట్యంలో శిక్షణ తీసుకొంది.జయేంద్ర కళాకేంద్రం ఆధ్వర్యంలో జరిగిన నిత్యారెడ్డి భరతనాట్య ప్రదర్శకు కేంద్ర సంగీత అవార్డు గ్రహీత సి.రామలింగశాస్త్రి, తెలంగాణ నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపికారెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొని నిత్యారెడ్డి నాట్యప్రవీణ్యతను కొనియాడారు. ఈ సందర్భంగా నిత్యారెడ్డి తన సంగీత నృత్య ప్రదర్శనను పలువురిని అబ్బురపరిచింది. జతిస్వరం, అలరింపు, కీర్తనం అంశాలపై ఆమె అలవోకగా ప్రదర్శన నిచ్చి సభికులను మంత్రముగ్ధుల్ని చేసింది. బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, గ్రేటర్ మాజీ అధ్యక్షుడు బి.వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు పి.గోవర్ధన్‌రెడ్డి, ఆర్.రాంరెడ్డి, కార్పొరేటర్ పి.పద్మ తదితరులు పాల్గొని నిత్యారెడ్డి నాట్యప్రదర్శనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కంచర్ల ప్రశాంతి, రాజశేఖర్‌రెడ్డి, రావి కమలాకర్‌రెడ్డి, అమల తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

యూసుఫ్‌గూడ, జూన్ 19, ప్రభాతవార్త : వెంగళరావునగర్ జవహర్‌నగర్‌లోని నివాసముండే గజ్జల తరుణ్‌కుమార్ అనే యువకుడు ఇంటినుండి బయటకు వెళ్ళి తప్పిపోయాడు. ఈవిషయమై కుటుంబ సభ్యులు వారి బందువుల ఇళ్ళల్లో స్నేహితులను సంప్రదించినప్పటికి ఏమాత్రం సమాచారం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 30వతేది సాయంత్రం సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లాడని ఫోన్ స్విచ్చాఫ్ రావడంతో మూడు రోజుల పాటు ఎదురుచూసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని యువకుడు తండ్రి గజ్జల బాలకృష్ణ పేర్కొన్నారు.

ఉజ్జయిని మహంకాళి ఆలయం రెండు నెలల 18 రోజులకు హుండీ ఆదాయం రూ27,36,259 లు

శ్రీఉజ్జయినీ మహాకాళి ఆలయంలో హుండీ లెక్కింపు

బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ శ్రీదేవి,ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మరియూ చైర్మన్ సురిటి రామేశ్వర్,ధర్మకర్తల మండలి సభ్యులు,మాజీ ధర్మకర్తలు, బ్యాంకు అధికారులు,మరియూ భక్తుల సమక్షంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని హుండీ లెక్కింపు నిర్వహించారు.రెండు నెలల 18రోజులకు సంబంధించిన హుండీ ఆదాయము నోట్లు రూ 26,29,134లు, కాయిన్స్(నాణేలు)రూ 1,07,125లు మొత్తం హుండీ ఆదాయం రూ 27,36,259లు అమ్మ వారికి కానుకల రూపంలో ఆదాయం వచ్చినట్లు ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి తెలియజేసారు.

నందనార్ నగర్ పార్కులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న

కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి : లింగాని ప్రసన్న

అడ్డగుట్ట, జూన్ 19 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తుకారంగేట్ నందనార్ నగర్ పార్కులో ఏర్పాటు చేసిన హరిత హారంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జిహెచ్ఎంసి వార్డు ఇన్‌ఛార్జి సౌజన్య, బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, వసంత, పొన్నాల రాజు, శ్యామ్‌సన్, అమర్, గోపి, రవి, ఇండి ఎండి. స్మయిల్, గౌస్, మహ్మద్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాం : క్రిషాంక్

పికెట్ ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్,జూన్ 19 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు విద్యాపంగా అభివృద్ధి చెందేందుకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్ తెలిపారు. గిఫ్ట్ ఏ స్మయిల్ కార్యక్రమంలో భాగంగా మన్నె క్రిషాంక్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్‌లోని కడక్‌పుర, పికెట్, బాలం రాయి, సాయిబాబా హట్స్ పరిసర ప్రాంతాల్లోని 19 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6 వేల 500 విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోనీ, రఘు, సాయి, కిరణ్, దిలీప్, సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు ప్రాధాన్యత

కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ క్రిష్ణ

దుండిగల్, జూన్ 19 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ 14వ వార్డులో రూ.14లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించ నున్న భూగర్భడ్రైనేజీ వ్యవస్థ పనులకు సోమవారం వైస్‌చైర్మ న్ పద్మారావుతో కలిసి కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితంగా పూర్తి చేయాలని సూచించారు. కాలనీలలో ప్రజావసరాలకు అనుగుణంగా మౌళిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో కౌన్సిలర్లు సత్యనారాయణ, భరత్‌కుమార్, నాయకులు వెంకటేశ్, మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్యామ్, శ్రీను, ఈశ్వర్, వెంకటేష్, రాజేష్, రాము కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితేనే అద్భుత విజయాలు సాధిస్తారు

ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త

ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థులతో దయానంద్, లక్ష్మణ్‌గుప్త

హైదరాబాద్, జూన్ 19,ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదివితే అద్భుత విజయాలు సాధిస్తారని ,లక్ష్యాన్ని పెట్టుకుని చదివితే విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు అధిరో హించవచ్చు నని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త సూచిం చారు. హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మణ్ గుప్త ఆధ్వర్యంలో కాచిగూడ వైశ్య హాస్టల్‌లో 2023 సంవత్సరం లో పదవతరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవ త్సరంలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రోత్సా హక మెడల్స్, ప్రశంసా పత్రాలు, నగ దు పురస్కారాలను ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే దయానంద్ గుప్త, హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ ఈవో ఎం.విజయలక్ష్మీ ,ఐఐఎంసి కళాశాల ప్రిన్సిపల్ కూర రఘువీర్ హాజరై అందజే శారు. ఈకార్యక్ర మంలో ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు కటకం శివకుమార్, లింగా ప్రకాశ్, దయాకర్‌గుప్త, వెంకటేశ్వర్లు, సత్యంగుప్త, శ్రీరాంగుప్త, గోపాలకృష్ణ, యెర్రం శ్రీనివాస్ గుప్త, హన్మంత్‌రావు, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు అధికారుల పర్యటన

బేగంపేట జూన్ 19, ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని రెండవ వార్డు ఇందిరమ్మనగర్ లో సోమవారం కంటోన్మెంట్ బోర్డు అధికారులు పర్యటించారు.బోర్డు చీఫ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాలకృష్ణ,శానిటరీ సూపరింటెండెంట్ దేవేందర్, వాటర్‌వర్క్స్ సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ లు పర్యటించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు షేక్ నయీం,పరుశురాం పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత

హరితహారం కార్యక్రమంలో విద్యార్థులతో ఎమ్మెల్యే వివేకానంద్

జీడి వెంట్ల, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని గాజులరామారం అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన హరితోత్సవం కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని సుమారు 2వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి కర్తవ్యమని, స్వచ్ఛమైన ప్రాణవాయువు లభించక ఇబ్బందులు పడుతున్న తరుణంలో పర్యావరణాన్ని రక్షించడం ప్రథమ కర్తవ్యమన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా సీఎం కేసీఆర్ నాయకత్వంలో భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడానికి హరితహారం కార్యక్రమం ద్వారా లక్షల మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మమత, డీసీలు ప్రశాంతి,మంగతాయారు, హార్టికల్చర్ డీడీ పద్మనాభం, సర్కిల్ మేనేజర్ విజయ రాణి, శానిటేషన్ డీఈఈ ప్రశాంతి, పారెస్ట్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

హరితోత్సవంలో పాల్గొన్న మేయర్

హరితహారం కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హరితోత్సవం కార్యక్ర మంలో సోమవారం మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సాయినగర్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం, జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాల, విజ్ఞాన్‌జ్యోతి ఉన్నత పాఠశాల, వివిఎన్ఆర్ కళాశాలల విద్యార్థులతో కలిసి సుమారు 500మొక్కలను, కార్పొరేషన్ పరిధిలో 4,800మొక్కలను మేయర్ ఆధ్వర్యంలో నాటారు.అంతే కాకుండా విద్యార్థులకు మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడంపై అవగాహన కల్పించి పచ్చని చెట్లు, ప్రగతికి మెట్లు అని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు యూనిఫార్మ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, ఎన్ఎంసీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నిజాంపేట్,జూన్19 ప్రభాతవార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ పార్టీల నాయకులు కొలన్ హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని, పార్టీ విజయానికి బూత స్థాయి కార్యకర్తల నుంచి సీనియర్ నాయకుల వరకు అందరు పార్టీ విజయానికి కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, జేమ్స్, సంజీవరెడ్డి, బాలయ్య, దినేష్, సాయి కృష్ణ, రజాక్, జాకీర్, వీరేష్ సంతోష్, శివ, శ్రీధర్‌రెడ్డి, పాల్, లక్ష్మీనారాయణ, అంజద్, వీరబాబు, అమృతయ్య, చౌదరి, రఫాత్, సల్మాన్, కైసల్య, గౌసియా, రెహనా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

తాను ఎమ్మెల్యేగా గెలిచాకే అంబర్‌పేటలో అభివృద్ధి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ఖాద్రీబాగ్‌లో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్; చిత్రంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త : అంబర్ పేట నియోజక వర్గం పరిధిలో బస్తీలు, కాలనీలలో దెబ్బతిన్న మార్గంలో నూతనంగా రోడ్లను ఏర్పాటు చేస్తా మని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఖాద్రిబాగ్‌లో 38లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచానే అంబర్‌పేట అభివృద్ధి చెందిందని అన్నారు.గతంలో ఇక్కడ గెలిచిన నేతలు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. బస్తీలు, కాలనీల్లో రోడ్లను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతాపం- సిద్ధాంత వ్యాసగ్రంథం ఆవిష్కరణ

ఉద్గ్రమప్రతాపం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న అయాచితంశ్రీధర్, ఎస్వీసత్య నారాయణ, ప్రతాపరెడ్డి, సావిత్రి, వింధ్యవాసిని, పాశంయాదగిరి

రవీంద్రభారతి, జూన్ 19 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సోమవారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరం లో కందిమళ్ల ప్రతాపరెడ్డి జీవితం–సాహిత్యం ఉద్గ్రమ ప్రతాపం సిద్ధాంత వ్యాసగ్రంథం ఆవిష్కరణ ఘనంగా జరిగింది. తెలంగాణ అరసం ప్రధాన కార్యదర్శి డా. రాపోలు సుదర్శన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. అయాచితం శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గౌరవ అతిథి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, విశిష్ట అతిథులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, సావిత్రి దంపతులు, ఆచార్య పి.సుమతీ నరేంద్ర, ఆచార్య సూర్యాధనుంజయ్, సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి తదితరులతో కలిసి డా. వి.విధ్యవాసినీదేవి సిద్ధాంత వ్యాసగ్రంథం ఉద్గ్రమ ప్రతాపంను ఆవిష్కరించి ప్రసంగించారు. రచయిత్రి, సిద్ధాంత వ్యాసగ్రంథ పరిశోధకురాలు డా. వి.వింధ్యవాసినీదేవి కందిమళ్ల ప్రతాపరెడ్డి జీవితం–సాహిత్యం ప్రథానాంశం గా పుస్తకంలో ఏముంది, సారాంశం ఏమిటో చెప్పాలని పాఠకునికి సులువుగా అర్థమయ్యేరీతిలో ఉద్గ్రమ ప్రతాపం పేరుతో తీసుకురావడం హర్షదాయకమన్నారు.

మారితహారంతో తెలంగాణలో పంటల సాగు పెరిగింది

నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మారితహారంలో భాగంగా మొక్కలు నాటుతున్న వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్

నార్సింగి, జూన్ 19 ప్రభాతవార్త : తెలంగాణ సీఏం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం కారణంగా తెలంగాణలో పంటల సాగు భారీగా పెరిగిందని నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం దశాబ్ది వేడుకల్లో భాగంగా నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పెద్ద ఎత్తున మొక్కలు నాటుతుండడం వలన సకాలంలో వర్షాలు కురిసి, జలాశయాలన్నీ నిండుకుంటున్నాయన్నారు. ఆయకట్టు పెరిగిందని, వరి సాగు లక్షల ఎకరాలు పెరిగిందని తెలిపారు. దూరదృష్టి కలిగిన నాయకుడు ముఖ్య మంత్రిగా ఉంటే అద్భుతాలు సాధించవచ్చున్నారు. దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలువడంలో సీఎం కేసీఆర్ కృషి దాగుంద న్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికి సమ ప్రాధాన్యతనిస్తుండడం వల్లనే వేగంగా అభివృద్ధి సాధ్యపడిందన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, యువకులు, ఉద్యోగులు ఇలా అన్ని రంగాల ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సంతోషంగా ఉన్నారని వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరుణజ్యోతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే అభివృద్ధి

కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ

బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త : తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే అభివృద్ధి సాధ్యమని,ఆరోజు కోసమే తామంతా ఎదురు చూస్తున్నామని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ అన్నారు.సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని అంబేద్కర్ నగర్ వార్డు 3 లో 2వ విడత భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బీజేపీ కమిట్మెంట్ అని. ఏదైతే తాము మాట ఇస్తామో దాన్ని తప్పకుండా నెరవేర్చుతాం అన్నారు.గతంలో బీ ఆర్ ఎస్ నాయకులు మేము అది చేసాం,ఇది చేసాం అని చెప్పుకుంటున్నారే తప్ప, కంటోన్మెంట్ ప్రాంతంలో ముఖ్యమంత్రి కే సీ ఆర్ సర్కార్ ఒక్క రూపాయి నిధులు ఖర్చు పెట్టిన పాపాన పోలేదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళీ జిల్లా అధికార ప్రతినిధి బీఎన్ శ్రీనివాస్,భాగ్యశ్రీ, కనకరాజు, దయానంద్, మధు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కమిటి సభ్యులు

యూసుఫ్‌గూడ, జూన్ 19, ప్రభాతవార్త : మోతీనగర్ ప్రాంతంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నిరంతరం శక్తి వంచన లేకుండా కృషిచేస్తుందని ఎమ్‌టిహెచ్‌ఎఫ్ అధ్యక్షులు మర్రి మల్లారెడ్డి అన్నారు. మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ప్రధాన కార్యదర్శి కెబి రామకృష్ణ, అధ్యక్షతన జరిగింది. ఇందులో 12అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా సిసికెమెరాలు, షటిల్ కోర్టు నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ పై అదనపు అంతస్థులు నిర్మాణం కోసం కమ్యూనిటీ హాల్ మెయింటెన్సు, పెయింటింగ్స్, మరమ్మత్తుల పనులు, వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు పాలక కమిటి పూర్తి స్థాయిలో సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జి వెంకటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాస్, హనుమంతరావుగౌడ్, శ్రీదేవి, ఎన్ అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్థాపంతో భర్త ఆత్మహత్య

హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త : భార్య పుట్టింటికి వెళ్లింది అని మనస్థాపంతో భర్త ఆత్మహత్యకు పాల్ప డిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిం ది. ఫిలింనగర్ పరిధిలోని దుర్గాభవానీ నగర్‌కు చెందిన నరసింహకు రెండేళ్ల క్రితం శివాని అనే యువతితో వివాహం జరిగింది. కొద్ది రోజుల నుంచి భార్యాభర్తల మధ్య మనస్ప ర్థలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో శివాని పుట్టింటికి వెళ్లిపో యిం ది. భర్తతో పాటు కుటుంబీలకులతో శివాని మాట్లాడకపోవడంతో భర్త నరసింహా మనస్తాపానికి గురయ్యాడు. ఇంట్లో ఎవరూ లేని సమ యం లో ఫ్యాన్‌కు ఉరేసుకుని నరసింహా ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఫిలిం నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దోపిడీలకు పాల్పడుతున్న ప్రైవేటు

విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

నిజాంపేట్, జూన్ 19 ప్రభాతవార్త: విద్యా వ్యవస్థకు ప్రైవేటు విద్య సంస్థలు తూట్లు పొడుస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కె.శివకుమార్ మండిపడ్డాడు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఏఐఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రైవేటు విద్యా సంస్థలను పరిశీలిం చామన్నారు. ఈ పరిశీలనలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం నోటు బుక్స్, టెక్స్ బుక్స్ అధిక ధరలకు విక్రయించడం గమనించామన్నారు. ఈ సందర్భంగా ఏఐఎ స్ఎఫ్ కార్యదర్శి మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల దోపి డీపై ఎంఈఓ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేయడానికి వెళ్తే సిబ్బంది అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.

మారితహారంతో నగరంలో ఆహ్లాదకర వాతావరణం

బిఆర్ఎస్ అంబర్‌పేట్ ఇంచార్జ్ ఎండ్ల సుధాకర్‌రెడ్డి

మొక్కలు నాటుతున్న సుధాకర్‌రెడ్డి, పులిజగన్, గరిగంటి రమేష్

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: మానవాళి మనుగడకు చెట్ల పెంపకం చాలా అవసరమని కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక ఈ తొమ్మిదేళ్లలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో హరితహారం ఒకటని దీన వల్ల నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని బిఆర్ఎస్ అంబర్‌పేట్ ఇంచార్జ్ ఎండ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అంబర్‌పేట్‌లో హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొ రేటర్ పులిజగన్, విజితారెడ్డి తదితరులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యా వరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల ని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు నాగేష్‌గౌడ్, మురళీకృష్ణ, జీవన్‌గౌడ్, మాధవరెడ్డి, ఎం.జనార్థన్, చందర్ చారీ, జెడి రాహుల్ ,దిలీప్‌కుమార్‌నేత, బాబాగౌసుపాషా, ప్రకాశ్‌రెడ్డి, యూసుఫ్, ఖలేద్, కనకయ్య పాల్గొన్నారు.

హరిత తెలంగాణతో భవిష్యత్ తరాలకు ప్రశాంత వాతావరణం

కార్పొరేటర్ ముద్దం

మల్లికార్జున్ నగర్ లో మొక్కను నాటుతున్న కార్పొరేటర్ ముద్దం

బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త : హరిత తెలంగాణా రాష్ట్రానికి పచ్చల హారం అని,హరిత తెలంగాణా తో భవిష్యత్ తరాలకు ప్రశాంత వాతావరణం ఉంటుందని ఓల్డ్‌బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు.హరిత హారం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఓల్డ్‌బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని సీనియర్ సిటిజన్ పార్కు రోడ్ నెంబర్ 3 మల్లికార్జున నగర్ కాలనీలో ముద్దం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ హరిత హారం కార్యక్రమాన్ని ఎంతో లాంఛనంగా ప్రారంభించారని,అప్పటి నుంచి దిగ్విజయంగా జరుగుతుందని,ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించినట్లైతే ఆ ప్రాంతం మొత్తం పచ్చదనాన్ని సంతరించుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య,మన్నె ఉదయ్ యాదవ్,మల్లేష్ యాదవ్, చందు యాదవ్,హరినాథ్,మహిళా ప్రశిడెంట్ లలిత,ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి యాదగిరి,బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,జాంగీర్,పిట్ల రాజు,పోచయ్య,దుర్గా సంతోషి శశికళ,రోజా కవిత,ఉమా కళాజ్యోతి, కమల,పద్మ,వాణి,ఉదయ్ రాణి సుప్రియ,సురేఖ,శ్రీలత,తేజు,సౌజన్య శాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన కెఎంపాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల భవనం

భవనం వద్ద సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, జూన్ 19 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహా దూర్‌పల్లిలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తన తండ్రి స్వర్గీయ కెఎం.పాండు జ్ఞాప కార్థం రూ,కోటి రూపా యల విరాళం తో నూతనంగా నిర్మి స్తున్న కెఎం.పాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల' భవనం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈనేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే భవనాన్ని సందర్శించడంతో పాటు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా భవనం వద్ద సౌకర్యాల కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

కిస్మత్‌పూర్‌లో పారిశుద్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్

నార్సింగి, జూన్ 19 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధి లోని కిస్మత్‌పూర్‌లో కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ పారిశుద్య కార్మికు లకు దుస్తు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు నిరంతరం శ్రమిస్తుండడం వల్లనే ప్రజలు ఏ సమస్య లేకుండా ఉంటున్నారన్నారు. వారం రోజుల పాటు పారిశుద్య కార్మికులు పనుల్లోకి రాకుంటే రోడ్లు, వీధులన్నీ దుర్వాసనతో నిండి, అంటు వ్యాధులు విజృంభిస్తాయన్నారు. అలాగే వీధి దీపాలు, మంచినీరు సకాంలో సరఫరా చేయడం కూడా నిలిచిపోతే ప్రజలు ఇళ్లల్లో ఉండలేరన్నారు. ఎండ,వాన,చలిలను లెక్క చేయకుండా తమకు అప్పగించిన పనులను కార్మికులు సవ్యంగా చేస్తుండడం వల్లనే ఎలాంటి సమస్య ఎదురవడం లేదన్నారు. అలాంటి కార్మికులకు దుస్తులు, సబ్బులు, షూస్, రేయిన్‌కోర్టులు, డెటాయిల్, శానిటైజర్స్, నిత్యావసర వస్తువులు ఇచ్చి ఆదుకునే అవకాశం రావడం సంతోషంగా ఉందని కార్పొరేటర్ శ్రీలతగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

జులై 3వ వారంలో లక్షలాది మందితో జాతీయ మహాసభ

ఉత్తరయ్య బస్తీ కమ్యూనిటీ హాలులో ఎంఎస్పీ డివిజన్ స్థాయి సమావేశంలో అజిత్ వాల్మీకి,శ్రీకిషన్ మాదిగ తదితరులు

బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా కేంద్రంగా లక్షలాది మందితో జరిగే జాతీయ మహా సభను విజయవం తం చేయడం కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నా మని ఎంఎస్పీ నియోజకవర్గం లోని యువ నాయకులు అజిత్ వాల్మీకి,ఇటుక శ్రీకిషన్ మాదిగలు అన్నారు.సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 3 వార్

దశాబ్ది పార్కు ప్రారంభం

పార్కుప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

అల్వాల్, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణా దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో కొనసాగుతున్నాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. హరితహారం దశాబ్ది ఉత్సవాలులో భాగంగా మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని వెంకుశా ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన పార్కును స్థానిక కార్పొరేటర్ జితేందర్‌నాథ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. దశాబ్ది కాలంలో రాష్ట్రం అన్ని రంగాలులో దేశానికి ఆదర్శంగా నిలిచిందదని మైనంపల్లి తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న అనేక సమస్యలను తీర్చిన ఘనత సీఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్దాలు కాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రజా అవసరాలను ప్రణాళికాబద్దంగా తీరుస్తున్నామని వివరించారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిత అనీల్ కిషోర్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ డిసి నాగమణి, డిఇ మహేష్, ఎఇ స్వాతి, ఎస్ఎస్ ప్రభాకర్ బిఆర్ఎస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, వెంకటేష్, మల్లిఖార్జున్, శోభన్, రమేష్ యాదవ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో రామంతాపూర్ డివిజన్

ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి

నాచారం, జూన్ 19 ప్రభాతవార్త: అభివృద్ధి బాటలో రామంతాపూర్ డివిజన్ ముందువరుసలో ఉందని ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు పేర్కొన్నారు. సోమవారం రూ. 38లక్షల వ్యయంతో కల్వర్టు, రూ. 12లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు లేని డివిజన్‌గా రామంతాపూర్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డిఈ నాగమణి, ఏఈ శ్వేత, వర్క్‌ఇన్స్ పెక్టర్ మహేందర్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకట్‌శ్వర్ రెడ్డి, గరిగ సుధాకర్, ఎండి ముస్తాక్, మధుసూధన్ రెడ్డి, నంది కంటి శివ, శ్రీధర్, కిట్టు, పరమేష్, బాబు, సమద్ పలువురు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన నాంపల్లి ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అష్టల్‌గండ్, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నాంపల్లి నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్,ప్రభుత్వ విఫ్ ఎం.ఎస్. ప్రభాకర్‌రావులు కలిసి మొక్కలు నాటారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నారాయణరావు పోరాట జీవితాన్ని తెలంగాణ పౌర సమాజం ఆదర్శంగా తీసుకోవాలి

సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపు

సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుద పోరాట వీరుడు, ప్రముఖ న్యాయవాది పి.వెంకటనారాయణరావు సామాజానికి, పేదలు, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని పలువురు హైకోర్టు న్యాయవాదులు కొనియాడారు. సోమవారం నాడిక్కడ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జరిగిన నారాయణరావు సంతాప సభలో సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ ప్రజల పౌర మానవ హక్కుల రక్షణ కోసం పలు పోరాటాలు నిర్వహించి జైలుకు సైతం వెళ్ళిన పోరాట యోధుడు, పెదల పాలిట న్యాయవాది ఎన్నో సేవలు అందించిన నారాయణరావు మరణం ప్రస్తుత సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంతాపసభలో హైకోర్టు న్యాయవాదులు మహేందర్‌రావు, మదన్‌మోహన్‌రావు, శ్యాంసుందర్‌రావు, పి.వి.శ్రీనివాసరావు, లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు తదితరులు నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఉష్ణోగ్రతల పెరుగుదలను ప్రకృతి విపత్తుగా గుర్తించి చర్యలు చేపట్టాలి

సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతల పెరుగుదలను ప్రకృతి విపత్తుగా గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని, వడదెబ్బ మృతులకు 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చినప్పటికి తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతల డిగ్రీలు 45 నుంచి 47 వరకు పెరుగుదల నమోదు అవుతున్నందున ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఉపశమనం చర్యలు చేపట్టాలని, వడదెబ్బలతో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో వందమంది వరకు చనిపోయినట్లు తెలుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో కూడా అధికారికంగా ఎండల్లో రెండు పూటలు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా కార్పొరేషన్, మున్సిపాలిటిలు, గ్రామపంచాయితీలలో ఉష్ణోగ్రత ఉపసమన చర్యలు తక్షణమే అవసరమన్నారు. మరి ముఖ్యంగా రోడ్లపై ట్యాంకర్లతో నీళ్ళు చల్లించడం, బస్ స్టేషన్‌లు, రైల్వే స్టేషన్‌లలో చల్లని మంచినీరు, మజ్జిగ పంపిణి చేయాలని, ఇందుకు ప్రభుత్వం, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవచ్చునని ఆయన సూచించారు. రుతుపనాలు అలస్యం అవడం వల్ల ప్రజలకు హెచ్చరికలు జారీ చేయడంతోపాటు వడదెబ్బలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కోరారు.

ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

సికింద్రాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: ప్రజలకు అహ్లాదకరమైన వాతావారణాన్ని కల్పించే విధంగా పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం బన్సీలాల్‌పేట్ డివి జన్ పద్మారావు నగర్‌లోని చిదానందం కాలనీలో నూతనంగా అభివృద్ధి చేసిన పార్క్‌ను ఆయన ప్రారంభించారు. పార్కులో మొక్కలు నాటిన అతంతరం ఓపెన్ జిమ్‌లో పరికరాల పనితీరును పరిశీలించారు. అదేవిదంగా ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో రూ. 25 లక్షలతో సీసీరోడ్డు, కమ్యూనిటీహాల్ నిర్మాణం, వెంకటాపురం కాలనీలో రూ. 40 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని సూచించారు. రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతోనే హరితహారం అనే కార్యాక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యాక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్, కార్పొరేటర్ హేమలత, పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఎంసీ ముకుందరెడ్డి, ఈఈ సుదర్శన్, చిదానందం కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, వెంకటేషన్ రాజు, శ్రీకాంత్‌రెడ్డి, మహేష్, శైలేందర్, రవీందర్‌సాగర్, మిట్టపల్లి బాబురావు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరితోత్సవం

మొక్కలు నాటి నీరు పోస్తున్న చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

దుండిగల్, జూన్ 19 ప్రభాతవార్త : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధి స్టేడియం సబ్‌స్టేషన్ పక్కన గల బృహత్ పట్టణ ప్రకృతి వనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణ తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందన్నారు. హరితహారం మొక్కలు ఏపుగా పెరిగి నేడు పర్యావరణ పరిరక్షణకు ఎంతో తోడ్పాటునందిస్తుండడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణరావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మహేందర్‌యాదవ్, భరత్‌కుమార్, మేనేజర్ సునంద, ఆర్‌వో శ్రీహరిరాజు, ఇంజినీర్ ప్రవీణ్‌కుమార్, మెప్మా మహిళా పొదుపు సంఘాలు, ఆర్పిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాతబస్తీలో హరితోత్సవ కార్యక్రమం

చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ మొక్కలు నాటుతున్న దృశ్యం

చార్మినార్, జూన్ 19 ప్రభాతవార్త : ప్రజలు తప్పకుండ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటాలని చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం చార్మినార్ సమీప లోని చౌక్ ప్రాంతంలో హరితోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఏసిపి రుద్రభాస్కర్ హుస్సేనీఆలం సిఐ నరేష్ కుమార్‌తో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఏసిపి రుద్ర భాస్కర్ మాట్లాడుతూ మొక్కలను నాటడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని,ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాదయాత్ర

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 19 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి మంగళవారం బాబుల్ రెడ్డి నగర్‌లో పర్యటించారు.బాబుల్‌రెడ్డి నగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు.స్థానిక సమస్యలను బస్తీ వాసులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.బోనాలు ఉత్సవాలు సందర్భగా అధికారులు పనులు త్వరగాపూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, గోపాల్ నాయక్,కుర్మయ్య,మహేష్,శేఖర్,టి.చిన్న,పాండు యాదవ్,బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, ఎఇ బల్వంత్ రెడ్డి,వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ పాల్గొన్నారు.

మొక్కలు నాటడం.. వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

పసంగిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ఇంటి వద్ద ఒక మొక్కను నాటాలనే ఆలోచనను కలిగిం చిన బృహత్తర కార్యక్రమం హరితహారం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం తెలం గాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బాగ్‌లిం గంపల్లిలోని మదర్‌డైరీ పార్కు లో హరితహారం కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య, జిల్లా పరిశ్రమల కేంద్ర జనరల్ మేనేజర్, నోడల్ అధికారి పవన్‌కుమార్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్రంలో 57కోట్ల మొక్కలను నాటి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిందని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయడంవల్లే ఇది సాధ్యమైందని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో 7శాతానికి గ్రీన్‌కవర్ పెరగడం ఆనందంగా ఉందని అన్నారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు.

వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయం హుండి ఆదాయం రూ.1,73,597

చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం హుండి లెక్కింపు కార్యక్రమం సోమవారం ఆలయంలో ఆలయం ఈవో దేవనాథం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ పర్యవేక్షణలో జరిగింది. ఆలయం ఇఒ మాచర్ల దేవనాథం మాట్లాడుతూ ఒక నెల 20 రోజులకు గాను హుండి లెక్కించగా రూ.1,73,597 ఆదాయం వచ్చిందని, భక్తులకు మనోభావాలకు అనుగుణంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా పూజలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కె.వెంకటాద్రి, ఆచారి, భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లక్ష్మీగణపతి దేవాలయం హుండి ఆదాయం రూ.1,89,655

ఆర్టీసిక్రాస్‌రోడ్స్ పవిత్రమైన శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం హుండి లెక్కింపు కార్యక్రమం సోమవారం ఆలయం స్వామివారి సన్నిదిలో ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆండాలు సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. రెండు నెలల 20 రోజులకుగాను హుండిని లెక్కించగా రూ.1.89,655 ఆదాయం వచ్చిందని, ఇందులో 30 అమెరికన్ డాలర్లను కొందరు అజ్ఞాత భక్తులు హుండిలో వేయడం జరిగిందన్నారు. ఆలయం ధర్మకర్తలు స్వరూప, రమణమూర్తి, వెంకటగోవిందరావు, రాజా శ్రీనివాస్, ఆలయం సిబ్బంది రాజన్, అర్చకులు కాశీనాథ్‌శర్మ, బుచ్చుమాచార్యులు, గోపాలాచార్యులు, రమాచార్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న నటరాజ్, బాబురావు, రిషికుమార్ తదితరులు

హైదరాబాద్, జూన్ 19,ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ఈనెల 21 నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోవత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ స్పోర్ట్స్ ఫెడరేషన్ చైర్మన్ శ్యామ్ నటరాజ్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. భారతీయ యోగాను ప్రపంచ దేశాలు గుర్తించడం గొప్ప విషయమన్నారు. 21 నగరంలోని సరూర్‌నగర్, గచ్చిబౌలి స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతాయని అందరూ అధికసంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షులు చతిరి బాబురావు సాగర్, ఉపాధ్యక్షులు రిషికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి 25వ తేదిలోగా షాపులను కేటాయిస్తాం

బేగంబజార్ ఫిష్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్నమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్,ఈచిత్రంలో కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్, నండ్‌కిషోర్‌వ్యాస్

బేగంబజార్,జూన్ 19ప్రభాతవార్త: బేగంబజార్ చేపల మార్కెట్‌లో అర్హులైన వారికి ఈనెల 25వ తేదిలోగా షాపులను కేటాయిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.బేగంబజార్ చేపల మార్కెట్‌ను అధికారులతో కలిసి సందర్శించారు.ఈసందర్భంగా స్థానికంగా చేపల విక్రయాలు జరుపుకుంటున్న వారిని సమస్య లు అడిడి తెలుసుకున్నారు.ఎంతో చరిత్ర కలిగిన ఈచేపల మార్కెట్‌లో సరైన సౌకర్యాలు ,వసతులు లేకపోవడం వలన విక్రయదారులు, కొనుగోలుదారులు అనేక ఇబ్బందులు పడేవారని,దానిని దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలు,వసతులతో 10కోట్ల రూపాయల వ్యయంతో జి.+3 పద్దతిలో చేపల మార్కెట్ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు.హోల్‌సేల్,రిటైల్, డ్రై పిష్ విక్రయాలు జరుపుకునే విధంగా షాపులను అర్హులకు కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన షాపులను కూడా వారికి,అర్హులైన వారికి కేటాయించడం జరుగుతుందన్నారు.మంత్రి వెంట కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్, మత్స్య శాఖ కమీషనర్ లచ్చిరాం భూక్యా,గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నండకిషోర్‌వ్యాస్‌బిలాల్,మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్,జిల్లా మత్స్య శాఖ అధికారి చరితారెడ్డి,జోనల్ కమీషనర్ రవికిరణ్,డిసి డి.డినాయక్, ఎ.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాయం కళాశాలలో తెలుగు కోర్సుల్లో ప్రవేశం

నాంపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : బొగ్గులకుంట తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు (స్నాతక, స్నాతకోత్తర) ప్రాచ్య కళాశాల (సాయం)లో వివిధ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య మీడియాకు తెలిపారు. 1965లో ప్రారంభమైన ఈ కళాశాలలో తెలుగుభాషా సాహిత్యాల్లో పిడిసి (ప్రీ డిగ్రీ కోర్సు); బిఎ (లాంగ్వేజెస్); ఎంఎ (లాంగ్వేజెస్) కోర్సులలో బోధన జరుగుతుంది. ఈ కోర్సులు చదివినవారు తెలుగు పండితులుగా, కళాశాలలు, విశ్వవిద్యాలయాల ఆచార్యులు, అధికారులుగా, పాత్రికేయులుగా స్థిరపడినట్లు వివరించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల పిడిసి కోర్సుకు అర్హులని, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బిఎ లాంగ్వేజెస్‌లో డిగ్రీ ఆన్‌లైన్ సిస్టం దోస్తే ద్వారా ప్రవేశం పెందవచ్చునని, తెలుగు ద్వితీయభాషగా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఎంఎ లాంగ్వేజెస్‌కు అర్హులని, పూర్తి వివరాలకు సారస్వత పరిషత్తు / మొబైల్ నంబర్లలో సంప్రదించవచ్చునని కళాశాల కరస్పాండెంట్, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య పేర్కొన్నారు.

ఎన్‌టిఆర్ స్టేడియం నుంచి జగన్నాథ రథయాత్ర

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇష్కాన్ కన్వీనర్ వరద కృష్ణదాస్

గన్‌ఫౌండ్రి,జూన్ 19 ప్రభాతవార్త:అబిడ్స్ ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌టిఆర్ స్టేడియం నుంచి జగన్నాథ రథయాత్రను నిర్వహిస్తున్నట్లు అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ కన్వీనర్ వరద కృష్ణదాస్ తెలిపారు.సోమవారం అబిడ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా మాదిరిగానే ఈ యేడు కూడా జగన్నాథ రథయా త్రను మధ్యాహ్నాం 12గంటలకు ఎన్‌టిఆర్ స్టేడియం నుంచి బయలు దేరి ఆర్‌టిసిఎక్స్‌రోడ్డు, చిక్కడ్‌పల్లి, నారాయణగూడ,హిమాయత్‌నగర్, లిబర్టీ, జిహెచ్ఎంసి ట్యాంక్‌బండ్,ఎన్‌టిఆర్ గార్డెన్ మీదుగా జలవిహార్ వరకు కొనసాగుతుందన్నారు.ఈ జగన్నాథ రథయాత్ర లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నవల్సిందిగా కోరారు.

ఉప్పల్ భగాయత్‌లో మొక్కలు నాటిన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్

నాచారం, జూన్ 19 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉప్పల్ భగాయత్‌లో స్థానిక ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డితో కలిసి రాజ్యసభ సభ్యులు జోగిన పల్లి సంతోష్‌కుమార్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు విధిగా ఇంటికో మొక్కను నాటాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణ రాజు, జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని, మణిపాల్ రెడ్డి, సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి, టీం వ్యవస్థాపక అధ్యక్షులు బేతి సుమంత్ రెడ్డి, నాయకులు జనంపల్లి వెంకట్‌శ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల హక్కుల సాధనకు సంఘటితంగా ఉద్యమించాలి

అడ్డగుట్ట,జూన్ 19 ప్రభాతవార్త: రైల్వే కార్మికుల హక్కుల సాధనకు భారత రైల్వే కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకర్‌రావ్ పిలుపునిచ్చారు.

రెండున్నర కేజీల ఎండు గంజాయి పట్టివేత

పేట్‌బషీరాబాద్,జూన్19 ప్రభాతవార్త: అస్బెస్టాస్ కాలనీలో ఎండు గంజాయిని విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం డీపీఈఒ విజయభాస్కర్ ఆదేశాల మేరకు ఏపీఏఎస్ మాధవయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలో ఇంటి నెంబర్ 42-172లో నివాసం ఉంటున్న బైపోతు భాస్కర్‌రావు(21) వద్ద 2.423 కేజీల ఎండుగంజాయి లభించింది. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా బాలానగర్, మూసాపేట ప్రాంతాలలో అవసరమున్న వారికి అధిక ధరకు విక్రయించి లాభాలు పొందుతున్నట్లు అధికారులకు తెలిపాడు. నిందితుడు వద్ద లభించిన 2.423కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ సోదాల్లో బాలానగర్ ఎక్సైజ్ సీఐ డి.వేణుకుమార్, ఎస్ఐలు పి.శ్యాంసుం దర్, జె.రఘు, కె.రష్మిత, సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, భార్గవి, పద్మ, పాల్గొన్నారు.

వారిత హారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం కాచిగూడలోని బర్కత్‌పురలోని లింగంపల్లి పార్కు, వార్డు ఆఫీస్ కార్యాలయం పార్కులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎక్కాల కన్నా, కాచిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యక న్నా ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హర్టికల్చర్ సిబ్బంది బ్లే స్సి, ఫయాజ్, జిహెచ్ఎంసి ఎఇ పవన్, బిఆర్ఎస్ సినీయర్ నాయకులు పాల్గొన్నారు.

LOSS OF DOCUMENT

I, Abhishek Agarwal S/o Prabhudass Agarwal, Aged about 44 years, Residence of 56 Sebastian Road Secunderabad - 03, Have Loss of my original Registered sale deed vide DOC No. 389/1998 of 31st March 1998 at S.RO Hyderabad Plot No.1117 Sector No. II, Measuring 240 SQ yards at Gandiguda Village, Ghasimiyaguda Gram panchayat, Shamshabad Mandal. if anybody found please call - 9848991373

IN THE COURT OF HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT : LB NAGAR
O.S. No. 393 OF 2023

BETWEEN:
Neelam Sailaja ...Plaintiff
AND
1. The Tahsildar, Saroornagar Mandal, RR District.
2. All concerned ...Defendants

NOTICE

To
All concerned,
Take notice that my client **Neelam Sailaja** D/o. late Neelam Veera Swamy has filed **O.S. No.393 of 2023** on the file of Hon'ble IV Additional Junior Civil Judge, RR District at LB Nagar seeking declaration to declare the plaintiffs as the successors to the estate of her late father Sri Neelam Veera Swamy. The said suit is posted to **14-07-2023 at 10.30 AM.** Interested parties may enter their appearance either in person or through their counsel if there are any objections to them, failing which the matter will be decided ex-parte, on merits.

(By Order of the Court)
M/s. SRIKANTH HARIHARAN K. RAGHUNATH
Advocates
1-1-336/35, Vivek Nagar, Chikkadapally, Hyderabad-500020

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV AMM; MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: L B NAGAR
**O S No.

ఘనంగా తెలంగాణ హరితోత్సవం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మొక్కను నాటి మట్టి పోస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

మన్సూరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త : దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కామినేని ఫ్లై ఓవర్ క్రింద ఉన్న ఆక్సీజన్ పార్క్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కాకుండా భవిష్యత్తు తరాలకు భూగోళాన్ని పరిరక్షించడం, పర్యావరణ పరంగా సుస్థిర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు. పెరుగుతున్న జనాభాతో అవ సరాలుపెరిగి అడవులు కనుమరుగవుతుండడంతో వాతావరణంలో మార్పులు వచ్చి వర్షపాతం తగ్గిపోతుందని 2015లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. తెలంగాణలో అటవీ విస్తీర్ణం 24 శాతం నుంచి 33 శాతానికి పెంచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2015-16లో 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమానికి అంకురార్పణచేసి రాష్ట్రవ్యాప్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అత్యున్నత ఆక్సీజన్ పార్క్‌ను నిర్మించడం జరుగుతుందని సుధీర్‌రెడ్డి తెలిపారు. పార్క్‌కు ఇరువైపులా పెద్ద జాలీలు ఏర్పాటు చేసి అట్టి ఆక్సీజన్ ఇచ్చే మొక్కలు జాలీల మీద పాకే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆక్సీజన్ మొక్కలు నాటడంవల్ల అట్టి మొక్కలు బయట ఉన్న కార్బన్‌డైఆక్సైడ్‌ను పీల్చుకొని ఆక్సీ జన్‌ను ఇవ్వడం జరుగుతుందన్నారు. మొట్టమొదటిసారిగా ప్రయోగాత్మకంగా ఎల్.బి.నగర్‌లో మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ సర్కిళ్ళ డిప్యూటీ కమిషనర్లు మారుతి దివాకర్, సురేందర్ రెడ్డి, కృష్ణయ్య, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, నాయకులు జక్కిడి మల్లారెడ్డి, లింగాల రాహుల్ గౌడ్, రాజిరెడ్డి, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, రఘుమారెడ్డి, కృష్ణమాచారి, ఒరుగంటి వెంకటేష్, టంగుటూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాటం చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ రాస్తారోకో

రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

తుర్కయంజాల్, జూన్ 19 ప్రభాతవార్త : భూ పోరాటం చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో తుర్కయం జాల్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాగార్జునసాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు, సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపా ధ్యక్షులు డి కిషన్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలా లు ఇవ్వాలని అనేక దఫాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్నప్పటికి పట్టించు కోకపోవడంతో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 71/1లో గుడిసెలు వేసుకోవాలని భూ పోరాటం చేస్తున్న సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, గణేష్‌గౌడ్‌లతో పాటు 10మంది మహిళలతో సహా మొత్తం 19 మంది వనస్థలిపురం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అరెస్టు చేసి జైలుకు పంపిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఆశీర్వాదం, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కొంచెం వెంకట కృష్ణ, మహిళా సంఘం నాయకురాలు కే శారద సిఐటియు నాయకులు సత్యనారాయణ, యాదగిరి, మధు శివప్రసాద్, యాదయ్య, బీరప్ప, శేఖర్ రెడ్డి హనుమంత్ రెడ్డి, లింగారెడ్డి, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

బాబానగర్‌లో రోడ్డు నిర్మాణం పనుల పరిశీలన : కార్పొరేటర్ శాంతి శేఖర్



రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, జూన్ 19 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధిలోని బాబానగర్ సంస్కృతి హిల్స్‌లో స్థానికుల ఫిర్యాదుతో కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతిశేఖర్ రూ. 14లక్షల వ్యయంతో రోడ్డు వేయించారు. నిర్మాణ పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పనుల ను నాణ్యతతో చేపట్టిన సందర్భంగా కార్పొరేటర్ అధికారులను, కాంట్రాక్టర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈ రూపా, ఏఈ లింగారావు, వర్క్‌ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, టీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, సుగుణాకర్ రావు, సంతోష్ గౌడ్, శ్రీనివాస్, మురళీ, కామేశ్వరి, బాలమణితో పాటు కాలనీ వాసులు బండా శేఖర్ రెడ్డి, హబీబ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సరైన పిన్‌కోడ్ ఉపయోగిస్తే ఉత్తరాల జారీలో జాప్యం ఉండదు : కరుణాకర్‌రెడ్డి

వనస్థలిపురం, జూన్ 19 ప్రభాతవార్త : సరైన పిన్‌కోడ్ ఉపయోగిస్తే ఉత్తరాల జారీలో జాప్యం ఉండదని వనస్థలిపురం డిప్యూటీ పోస్ట్ మాస్టర్ కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఉత్తరాలలో సరైన పిన్‌కోడ్ వ్రాయకపోవడంతో ఉత్తరాల జారీలో జాప్యం ఏర్పడుతుందని పిన్‌కోడ్ ఆధారంగానే ఉత్తరాల సార్టింగ్ జరుగుతుందన్నారు. ముఖ్యంగా బిఎన్‌రెడ్డి, హస్తినాపురంలోని టీచర్స్ కాలనీ, చైతన్యనగర్, అగ్రికల్చర్‌కాలనీ, విశ్వేశ్వరయ్యకాలనీ, జడ్పీ రోడ్‌లోని కాలనీలతోపాటు అనుపమగనగర్, హస్తినాపురం నార్త్, సౌత్‌కు సంబం ధించిన ఉత్తరాలపై 500070 వ్రాయడంవల్ల ఉత్తరాలు రావడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. ఆయా కాలనీలు వైదేహినగర్ పోస్టాపీస్ పరిధిలోకి వస్తాయని అందకు 500079 పిన్‌కోడ్ రాయాలని పేర్కొన్నారు. తద్వారా ఉత్తరాల జారీలో జాప్యం జరగదని తెలిపారు.

నడకతో చక్కటి ఆరోగ్యం : రఘునందన్‌రెడ్డి

సమావేశంలో ప్రసంగిస్తు అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి

మలక్‌పేట, జూన్ 19 ప్రభాతవార్త : నడకతో చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని శాలివాహననగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి పేర్కొన్నా రు. మూసారాంబాగ్ డివిజన్‌లోని శాలివాహననగర్ పార్కులో ఆయన ఆధ్వ ర్యంలో వాకర్స్ క్లబ్ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు వ్యాయామం చేయడంవల్ల ఎటువంటి రోగాలు మన దరిచేరవన్నారు. నడకతో పలు ప్రయోజనాలు చేకూరుతాయ ని, వాటి ఉపయోగం గురించి తెలిపారు. క్లబ్ సభ్యులు అందరూ కలిసి మెలసి ఉండాలన్నారు. వాకర్స్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ చక్రపాణి, క్లబ్ కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌యాదవ్, కె.సదానందం, రాజేశ్వర్‌రెడ్డి, జక్క మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు సేవలందిస్తున్న మాతృ దేవోభవ ఆశ్రమానికి నిత్యావసర సరుకుల విరాళం

సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త: అనాథలు, మతిస్థిమితం లేని అభాగ్యుల కు సేవలందిస్తున్న నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవఆశ్రమానికి రూ.లక్ష విలువ చేసే నిత్యావసర సరుకులను దాత అందజేశారు. హోప్ ఫర్ స్పందన ఆధ్వర్యంలో స్వర్గీయ రమ్య గడంషెట్టి, స్వర్గీయ సరోజిని రావులపాటి జ్ఞాప కార్థం పెన్సిల్ వీణ సంస్థ భాస్కర్, వారి కుటుంబ సభ్యులు నిత్యావసర సరుకులను ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరికి అందజేశారు. ఈ కార్యక్రమం లో రఘు అరికపూడి, భాస్కర్, రోజా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన మున్సిపాలిటీ పాలకవర్గం

సమావేశంలో పాల్గొన్న చైర్ పర్సన్ అనురాధ, పాలకవర్గ సభ్యులు

తుర్కయంజాల్, జూన్ 19 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కుంటువడిందన్న బిఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు సరికాదని, దీన్ని ఖండిస్తున్నామని చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్లు అన్నారు. సోమవారం రాగన్నగూడ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచితవ్యాఖ్యలు చేశారని మండి పడ్డారు. మున్సిపల్ నిధులతోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి కానీ, ఎమ్మెల్యే నుంచి కానీ చిల్లిగవ్వ రాలేదన్నారు. మున్సిపల్ బిల్డింగ్, వెజ్ నాన్ వెజ్ బిల్డింగ్ ఏర్పాటు కు వివాదాస్పద స్థలాలను ఎంపిక చేసి, మంత్రి కేటీఆర్‌తో ప్రారంభోత్సవా లు చేయించారన్నారు. అది ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మండిపడ్డారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీపై అభివృద్ధిపై బహి రంగ చర్చకు సిద్ధమని, ఈ నెల 26న సోమవారం ఉదయం 10.30కి అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు రావాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. కాంగ్రెస్‌కు చెందిన 17మంది కౌన్సిలర్లు, నలుగురు కోఆప్షన్ సబ్యులతో తాము లెక్కలతో సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సబ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల పల్లి ధన్ రాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సి పల్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్. కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్లు మేతరి అనురాధ దర్శన్,నక్క శివలింగం గౌడ్, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, కంబాలపల్లి ధనరాజ్, కో ఆప్షన్ నెంబర్ సుజాతాలి, వంగేటి గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాలో అధికారుల నిర్లక్ష్యం

జలమండలి కార్యాలయంముందు బిజెపి ధర్నా

జలమండలి కార్యాలయంముందు ధర్నాలో పాల్గొన్న లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, జూన్ 19 ప్రభాతవార్త : కాలనీవాసులకు మంచినీటి సరఫరాలో జలమండలి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆరోపించారు. డివిజన్ పరిధిలోని కాలనీలలో గత 5రోజులుగా మంచినీటి సరఫరా కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారన్నారు. కాలనీవాసులు విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో సోమవారం లచ్చిరెడ్డి కాలనీవాసులు, బిజెపి నాయకులతో కలిసి సెల్ఫ్‌ఫైనాన్స్‌కాలనీలోని జలమండలి కార్యాలయంముందు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 రోజులుగా నీటి సరఫరా చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సమస్య వచ్చినప్పుడు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాల్సి ఉంటుంది. అటువంటిచర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికా రులు చోద్యం చూస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు. మరమ్మ తుల కారణంగా నీటి సరఫరాలో అంతరాయం కలిగిందని జలమండలి అధి కారి వినోద్ తెలిపారు. త్వరలో నీటి సరఫరా పునరుద్ధరిస్తామని చెప్పడంతో నాయకులు ధర్నా విరమించారు. ఈ కార్ యక్రమంలో చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి, నాయకులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొంతం నవకిషోర్‌రెడ్డి, బాకారం నర్సింహ్మారెడ్డి, బొమ్మ రఘురాంనేత, శరత్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ కాలనీల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి : డిఇ సురేష్

మలక్‌పేట, జూన్ 19 ప్రభాతవార్త : వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చంపాపేట డివిజన్ విద్యుత్ శాఖ డిఇ సురేష్ పేర్కొన్నా రు. చంపాపేట డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణంలో సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వ హించారు. సిజిఆర్ఎఫ్ ఫోరం చైర్‌పర్సన్ ఎన్.జయరాజ్, సభ్యులు లలిత, శోభారాణి, గజేందర్, డిఇ సురేష్ తదితరులకు వినియోగదారులు తమ సమ స్యలగురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా డిఇ సురేష్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 15 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో 7 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించామని వివరించారు. మిగిలిన 8 ఫిర్యాదులు త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు చేపడుతున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో ఎడిఇలు రాజేందర్, రాంచందర్, నాగిని, ఎఇ శేఖర్‌రెడ్డి, ఎఇలు విజయ్‌కుమార్, ప్రవీళికరెడ్డి, నాగిరెడ్డి, వెంకట్‌రావు, విజయ్‌రెడ్డి, రణధీర్, రాంబాబు, వినియోగదారులు పాల్గొన్నారు.

దేశ ప్రజలు రాహుల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు: చిగిరింత పారిజాత

పుస్తకాలు పంపిణీ చేస్తున్న పారిజాత, సంతోష, బాబు, మల్లారెడ్డి తదితరులు

సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త: దేశ ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వా న్ని కోరుకుంటున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అదేవిధంగా అల్మాస్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలలో సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు, పార్టీనేతలు, కార్యకర్తలతో కలిసి కేకులు కట్ చేసి నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ ప్రజల సమైక్యత కోసం కొన్ని నెలల క్రితం రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర అన్ని వర్గాల వారిని ఆకట్టుకున్నదని తెలిపా రు. యాత్ర నేపథ్యంలో రాహుల్ గాంధీపై, కాంగ్రెస్‌పై ప్రజల విశ్వాసం పెరిగిందని అన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, మీర్‌పేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేం దర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్ర జైహింద్‌కుమార్, నవారు మల్లారెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, పుట్టగళ్ళ ఆశోక్, పెత్తుల ఆనంద్‌రెడ్డి, టేకుల సుధాకర్‌రెడ్డి, మల్లారి శ్రీధర్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, ఓగం భిక్షపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పార్కులతో ఆరోగ్యం ఆహ్లాదం : సుధీర్‌రెడ్డి

చిల్డ్రన్స్ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త : పార్కులను ఏర్పాటుచేసి పచ్చదనాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల కో సం పార్కులతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. అన్మగల్ హయత్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన చిల్డ్రన్స్ పార్కును సోమవారం ఆయన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నా రులకు అన్నిరకాల హంగులు, సదుపాయాలతో పార్కును ఏర్పాటు చేసినట్లు వివరించారు. నియోజకవర్గంలోని పార్కు స్థలాలను పరిరక్షించడంతో పాటు అందులో పచ్చదనాన్ని అభివృద్ధి పరిచి కాలనీవాసుల ఆరోగ్యాన్ని పెంచడా నికి, ఆహ్లాదాన్ని పంచడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నగరంలోని ఇతర నియోజకవర్గాలతో పోల్చితే ఎల్.బి.నగర్‌లోనే అత్యధిక పార్కులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పార్కుల నిర్వహణపై స్థానికులు దృష్టి సారించాలన్నా రు. కార్యక్రమంలో డీసీ మారుతీ దివాకర్, నాయకులు సామ తిరుమల్‌రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, భాస్కర్‌సాగర్, బోడబిక్షపతి, గుడాల మల్లేష్, మల్లీశ్వరి, అంజలి, స్ప్రెలాబ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల బిల్లులు వెంటనే చెల్లించాలి : అధ్యక్షులు రవీంద్ర సాగర్

కాప్రా సర్కిల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న కాంట్రాక్టర్లు

కుషాయిగూడ, జూన్ 19 ప్రభాతవార్త : గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లును వెంటనే చెల్లించి కాంట్రాక్టర్ల కుటుంబాలను ఆదుకో వాలని కాప్రా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంగిశెట్టి రవీంద్ర సాగర్ డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి పరిధిలో పెండింగ్లో ఉన్న 900 కోట్ల కాంట్రా క్టర్ల బిల్లులను చెల్లించాలంటూ జిహెచ్ఎంసి వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా కాప్రా సర్కిల్ పరిధిలోని కార్యాలయాన్ని ముట్టడించి పోస్టర్లను విడుదలచేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కోట్లాది రూపాయలు అధిక వడ్డీలకు అప్పుచేసి కాంట్రాక్టు పనులు పూర్తిచేసినప్పటికీ ఆయాబిల్లులు చెల్లించని కారణంగా కాంట్రాక్టర్లంతా అప్పుల పాలై కుటుంబాలువ పోషించుకోలేక ఆందోళనలో ఉన్నాయని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు అంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆలోచించి కాంట్రాక్టర్ల బిల్లులను వెంటనే విడుదల చేసి ఆదుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

నాగోల్‌లో నవచైతన్య యువజన సంఘం నూతన భవన ప్రారంభోత్సవం : అరుణ



ప్రారంభోత్సవం చేస్తున్న కార్పొరేటర్ చింతల అరుణ

ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త : నాగోల్‌లోని నవచైతన్య యువజన సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి సాయిశ్రీ, ఏసిపి శ్రీధర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొని నవ చైతన్య యువజన సంఘం భవనం ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నవచైతన్య యువజన సంఘం అధ్యక్షుడు చెరుకు ప్రవీణ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ నూతన భవన విషయంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మల్లేశం, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీతప్రశాంత్‌గౌడ్ సహాయ సహకారాలతో భవన నిర్మా ణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రెటరీ స్వాతిన్‌గౌడ్, ట్రెజరర్ మధుగౌడ్, మాజీ ప్రెసిడెంట్ బద్దం కుమార్‌గౌడ్, చెరుకు శ్రీధర్‌గౌడ్, బద్దం మహేందర్‌గౌడ్, ఇందిరల రమేష్‌గౌడ్, అనంతుల బాబు, సాయి, నవీన్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

మునగనూరు జర్నలిస్టుల సమస్యను పరిష్కరించాలని సిఎస్‌కు కేసిఆర్ ఆదేశం



సిఎం కేసీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కటకం సుభాష్, సత్యనారాయణ

ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త : దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ పరిధి మునగనూరు గ్రామంలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాలసమస్యను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతాకుమారికి ఆదేశించారు. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న 85 మంది జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో పరిష్కారానికి నోచుకో నుంది. గత 14సంవత్సరాలుగా పెండింగులో ఉన్న మునగనూరు సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మహేశ్వరం, ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, మలక్‌పేటకు చెందిన జర్నలిస్టులు కటకం సుభాష్, తగరం సత్యనారాయణ, ప్రవీణ్‌కుమార్, చండీశ్వర్ తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేసి పూర్తి వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. అందుకు స్పందిం చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వినతిపత్రాన్ని సిఎస్ శాంతకుమార్‌కి ఇచ్చి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డికి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. జర్నలిస్టు సమస్యపై ముఖ్యమంత్రి స్పందించడం పట్ల పలువురు జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు : డిఫెన్స్ కాలనీ హౌసింగ్ సొసైటీ

నేరేడ్‌మెట్ జూన్19 ప్రభాతవార్త: డిఫెన్స్ కాలనీ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీలోని పారు క స్థలం కబ్జాకు గురవుతుందని అసత్య ఆరోపణలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు విజయసారథి, శివయ్యలు పేర్కొన్నారు. సొసైటీ కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సొసైటీ ఏర్పడిననాటినుండి ఇప్పటివరకు మాజీ సైనికుల కుటుంబాల ప్రయో జనాల కోసం, ప్రజా ప్రయోజనాల కోసం కృషి చేయడం జరిగిందన్నారు. సొసైటీ ఆధీనంలో ఉన్న మిగులు స్థలాలను సొసైటీ అభివృద్ధిపై ఆలోచించి జనరల్‌బాడీ సమావేశంలో వాటిపై చర్చిస్తామన్నారు. జనరల్ బాడీ సమావే శంలో వచ్చే తీర్మానం మేరకే మిగిలిన స్థలాల అభివృద్ధిపై చర్చిస్తామన్నారు. సొసైటీ నిబంధనలమేరకు అన్ని రకాల అనుమతులు తీసుకొని ఆమోదం పొందిన తర్వాతే నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏ ఒక్కరి ప్రయోజ నాల కోసం సొసైటీని వాడుకోవడంలేదని గుర్తు చేసారు. సొసైటీకి సంబంధం లేని కొంతమంది వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు ఆరోపణల